www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 22 సెప్టెంబర్ 2025

నేడు యథావిధిగా
'ప్రజాసమస్యల పరిష్కార వేదిక'

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

మార్కెట్‌లో మండీదారుల
సిండికేట్‌కు స్వస్తి

ఇనామ్‌తో చీనీ కొనుగోలుకు శ్రీకారం
నేటి నుంచి పులివెందులలో అమలు

ప్రజాశక్తి-సింహాద్రిపురం

పులివెందుల మార్కెట్ యార్డులో రెండేళ్ల కిందట చీనీ కాయల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పులివెందుల ప్రాంతంలో తోటలు అధికంగా ఉండడంతో రైతులకు సుల భతరంగా విక్రయించుకునేందుకు వీలుగా చీని కాయలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అయితే ఈ మార్కెట్ యార్డులో బహిరంగ వేలంతో కాయలను కొనుగోలు చేసేవారు. ఈ విధానం వల్ల అక్కడే ఉన్న మండీదారులు సిండికేట్ అయి రైతులకు మంచి ధరలు ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెలలో స్వచ్ఛందంగా రైతులు మార్కెట్ యార్డ్ వద్దకు వచ్చి సరైన ధరలు వేయడం లేదని, వ్యాపారులు కుమ్మక్కయ్యారని ఆందోళన చేశారు. దీంతో కలెక్టర్ శ్రీధర్ మార్కెట్ యార్డ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇనామ్ విధానంలో చీని కాయలు కొనుగోలు చేయాలని, దీని వల్ల దేశంలోని వ్యాపారులు ఆన్‌లైన్ విధానంలో కొనుగోలు చేయడంతో మంచి ధరలు వస్తాయని సూచించారు.

ఇనామ్ అంటే జాతీయ వ్యవసాయ మార్కెట్ అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక ఆన్‌లైన్ ప్లాట్ ఫామ్. దీని ద్వారా రైతులు తమ పంటలను దేశవ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులకు విక్రయిస్తారు. ఈ విధా నంలో రైతులు ఇనామ్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని, తమ ఉత్పత్తులను నమోదు చేస్తారు .అలాగే కొనుగోలుదారులు ఆన్‌లైన్‌లో బిడ్డింగ్ చేసి కొనుగోలు చేస్తారు. దీనివల్ల రైతులకు మంచి ధర లభించడంతోపాటు కొనుగోలుదారులకు విస్తృత మార్కెట్ అందుబాటులోకి వస్తుందని ఈ వెబ్‌సైట్ వివరిస్తుంది. రైతులు ఇనామ్ వెబ్‌సైట్ (ఇఎన్ఎఎన్.జిఒవి.ఇన్)లో ఫార్మర్‌ను ఎంచుకుని తమ ఇమెయిల్ ఐడితో నమోదు చేసుకోవాలి. నమోదు చేసుకున్న తర్వాత, ఇమెయిల్‌కు తాత్కాలిక లాగిన్ ఐడి, పాస్‌వర్డ్ వస్తాయి. ఈ లాగిన్‌తో డాష్‌బోర్డ్‌లోకి వెళ్లి, వారు నమోదు చేసుకున్న ఎపిఎంసితో రిజిస్టర్ అవ్వాలి. అప్పుడు ఎపిఎంసి ద్వారా కెవైసి పూర్తయిన తరువాత ఎపిఎంసి వారి అప్లికేషన్‌ను ఆమోదిస్తుంది. తర్వాత, రైతులు వారి శాశ్వత ఇ-నామ్ లాగిన్ ఐడి, పాస్‌వర్డ్‌ను అందుకుంటారు. లాగిన్ ద్వారా, రైతులు తమ ఉత్ప త్తులను జాబితా చేయవచ్చు. అలాగే కొనుగోలుదారులు ఆన్ లైన్‌లో బిడ్డింగ్ చేయ వచ్చు. ఈ విధానం వల్ల రైతులకు దేశవ్యాప్తంగా ఉన్న కొనుగోలుదారులతో వ్యాపారం చేసే అవకాశం లభిస్తుంది. దీనివల్ల మంచి ధరలు లభించే అవకాశం ఉంది. అదేవిధంగా కొనుగోలుదారులు రైతులకు వారి బ్యాంకు ఖాతాలో ప్రత్యక్ష చెల్లింపు జరుగుతుంది. కొనుగోలు దారులకు మధ్యవర్తిత్వం తగ్గడం వల్ల లావాదేవీల ఖర్చులు తగ్గుతాయి. మార్కెట్లోని మండీదారులందరూ సిండికేట్‌గా మారి తక్కువ ధరలకు వేలంపాటలో వేలం వేసేవారు. దీనివల్ల నష్టపోవడం జరుగుతుండేది.

పులివెందుల మార్కెట్లో కొనుగోలు చేస్తున్న చీనీ కాయలు

మండీదారులతో నష్టపోయాం

మార్కెట్లోని మండీదారులందరూ సిండికేట్‌గా మారి తక్కువ ధరలకు వేలంపాటలో వేలం వేసేవారు. దీనివల్ల నష్టపోవడం జరుగుతుండేది. కొత్త విధానంతోనైనా రైతులకు మంచి ధరలు కల్పించాలి.

-రామ్మోహన్ రెడ్డి, చీనీ రైతు, గురజాల.

వ్యాపారులు ఎక్కువమంది పాల్గొనే అవకాశం

ఇనామ్ విధానం ద్వారా మార్కెట్ యార్డులో చీని కొనుగోలు ప్రారంభిస్తున్నాం. దీనివల్ల భారతదేశంలోని వ్యాపారులు అందరూ పాల్గొనే ఉంటుంది. దీ వ్యాపారులకు డిమాండ్ మేరకు ఆన్‌లైన్‌లో ఎక్కువ ధరకు కొనుగోలు చేసే అవకాశం ఉంది. చెల్లింపులు సైతం నేరుగా రైతు ఖాతాలోనే జమ చేయడం జరుగుతుంది.

- శ్రీధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ, పులివెందుల.

ప్రభుత్వ పథకాలను
మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్. సుస్మిత

ముఖా ముఖి..

ప్రజాశక్తి- రాయచోటి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్న ప్రభుత్వ పథకాలను జిల్లాలో మత్స్య కారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్. సుస్మిత పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో మత్స్యశాఖల కార్యాలయాలు, లైసెన్స్ రిజర్వాయర్లు, చెరువుల వివరాలు, కార్మికులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సబ్సిడీలు, ఇతర పథకాలు, ఉపాధి ద్వారా జీవ నాధారం ఎలా పొందాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో ఆమె పేర్కొన్నారు.

అన్నమయ్య జిల్లాలో మత్స్యశాఖ కార్యాలయాల వివరాలు తెలిపండి?

జిల్లా కేంద్రమైన రాయచోటిలో జిల్లా మత్స్యశాఖ కార్యాలయం ఉంది. బహుదా, పీలేరు, రాజంపేట, మదనపల్లి ప్రాంతాలలో మత్స్యశాఖ కార్యాలయాలున్నాయి.

మత్స్యశాఖ అధికారుల పని వివరాలు తెలపండి?

మత్స్య శాఖలో చేప పిల్లలు పెంపకం, చెరువులు లీజులకు ఇవ్వడం, లైసెన్స్ రిజర్వాయర్లలో మత్స్య కారులకు లైసెన్సుల మంజూరు చేయిస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభత్వాల పథకాలను మత్స్య కారులకు అందజేయడం, వారికి అవగాహన సదస్సులు నిర్వహించడం మత్స్యశాఖ అధికారుల పని విధానం.

జిల్లాలో లైసెన్స్ రిజర్వాయర్లు,చెరువుల వివరాలు తెలపండి ?

జిల్లా వ్యాప్తంగా లైసెన్స్ జర్వాయర్లు 2, చెరువులు 146 ఉన్నాయి. చేపల చెరువులకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి. లేని పక్షంలో చర్యలు తీసుకుంటాం.

మత్స్య శాఖకు ఆదాయాన్ని పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మత్స్యశాఖ ద్వారా రెండు రకాలు ఆదాయ పెంపుదలకు కృషి చేస్తున్నాం. ప్రధాన మంత్రి మత్స్య సంపద యువజన పథకం (పిఎంఎంఎస్) ద్వారా శాఖా పరంగా గుర్తించిన లైసెన్స్ రిజర్వాయర్లలో చేప పిల్లలను వదలడం ద్వారా చేపల వృద్ధి చెందడానికి అన్ని చర్యలు చేపడుతున్నాం. మత్స్యశాఖ శాఖలో లైసెన్స్ రిజర్వాయర్లో చేప పిల్లలను పెంచడం, నూతనంగా వచ్చే పథకాలను మత్స్య శాఖ కార్మికులకు వివరిస్తున్నాం.

ఫిష్ దుకాణాలు ఎన్ని ఉన్నాయి ?

జిల్లా వ్యాప్తంగా 31 పిష్ దుకాణాలున్నాయి. అందులో 15 ద్విచక్ర వాహనాలు, త్రీ వీలర్ వాహనాలు 1, నాలుగు చక్ర వాహనాల 2 అందు బాటలో ఉన్నాయి.

మత్స్య శాఖ ద్వారా ఉపాధి అవకాశాలు ఏమైనా కల్పిస్తున్నారా?

జిల్లా వ్యాప్తంగా చెరువులలో చేపల పెంపకం, రవాణా ద్వారా డ్రైవర్లకు, కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. వీటితో పాటు మత్స్య కారులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను వివరించి వాటిని అమలు చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

జిల్లాలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా?

జిల్లాలో మత్స్యశాఖ కార్యాలయాలలో సిబ్బంది కొరత ఉంది. ప్రస్తుతం ఉన్న సిబ్బంది తోనే విధులు నిర్వహిస్తున్నాం.

మత్స్య కారులకు సలహాలు, సూచనలు ఏమైనా ఇవ్వాలనుకుంటున్నారా?

జిల్లాలో ఉన్నటువంటి మత్స్యశాఖ కార్మికులందరు డిపార్ట్‌మెంట్ కల్పించిన స్కీములను ప్రత్యేకంగా ఉపయోగించుకోవాలి. ప్రతి మూడు నెలలకు, 6 నెలలకు ఒకసారి మేనేజింగ్ కమిటీ సంఘాల సమావేశాలు నిర్వహిస్తున్నాం. సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలి. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలన్నింటిని కార్మికులు అందరూ ఉపయోగించుకోవాలి. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలోని మత్స్యశాఖ కార్యాలయానికి వచ్చి సంప్రదించవచ్చును.

ప్రణాళికాబద్ధంగా జిల్లా అభివృద్ధికి కృషి

సాహితీ కృషీవలుడు 'లోకనాథం'

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రముఖ పద్యకవులలో ఒకరై తనదైన మార్గంలో కవితా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ 34 రచనలు చేసిన సాహితీ కృషీవలుడు ఎం.వి.లోకనాథం అని యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' 147వ సదస్సులో భాగంగా 'ఎం.వి.లోకనాథం జీవితం - సాహిత్యం' కార్యక్రమం ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో నిర్వహించారు. సభాధ్యక్షులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ నెలనెలా సీమ సాహిత్యం కార్యక్రమం ద్వారా ప్రసిద్ధులై అందరికీ పరిచితులైన సాహితీవేత్తలే కాక మరుగునపడిన ఎంతోమంది సాహితీవేత్తలు కూడా సాహితీ ప్రేమికులకు పరిచయం అవుతుండడం సంతోషకరమన్నారు. ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎం.వి.లోకనాథం కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలోని కొండమాచుపల్లెకు చెందిన మహాలక్షుమ్మ, రంగయ్య దంపతులకు జన్మించారన్నారు. ఆయన డైట్ కళాశాల ఉపన్యాసకులుగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి జిల్లా పర్యవేక్షణాధికారి, అనియతవిద్య సమన్వయకర్త, జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా పరిషత్ అధికారిగా విధులు నిర్వహించారన్నారు. డైట్ కళాశాల ప్రిన్సిపల్‌గా విరమణ తర్వాత అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్‌లో (బెంగళూరు) స్పెషలిస్ట్‌గా, నెక్స్ట్ ఎడ్యుకేషన్ (హైదరాబాద్) కన్సల్టెంట్‌గా, ఎడిటోరియల్ బోర్డు మెంబర్‌గా సేవలందించారన్నారు. లోకనాథం శతక రచనలో మేటి అని, ఒక పద్యంలో మరో పద్యాన్ని గానీ, పలు పద్యాలను గానీ ఉంచి రచించే గర్భ కవిత్వంలోనూబీ పద్మం, ఖడ్గం మొదల్కైన ఆకారాల్లో పద్యాల్లోని అక్షరాలను ఒక క్రమంలో అమర్చి చెప్పే బంధకవిత్వంలోనూ దిట్ట అని అభివర్ణించారు. లోకనాథం అనేక రచనలు చేశారని పేర్కొన్నారు. ఆయన ముద్రిత రచనలను సభకు పరిచయం చేశారు. లోకనాథ రామాయణాన్ని, పలువిధాలైన శతకాలను విశ్లేషిస్తూ లోకనాథం పద్యవిద్యా పాఠవాన్ని తెలియజేస్తూ అనేక పద్యాలను ఉదాహరించారు. సభను డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి సమన్వయం చేశారు. కార్యక్రమ ప్రారంభంలో వక్త ఆచార్య మూల మల్లికార్జునరెడ్డిని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, సహాయ పరిశోధకులు డాక్టర్ భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది కలసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఎం.వి.లోకనాథం, సోమకళానాథ రెడ్డి, నాగముని, డాక్టర్ వెల్లాల వేంకటేశ్వరాచారి, రాజారెడ్డి, డాక్టర్ జి.వి.సాయిప్రసాద్, కొత్తపల్లి రామాంజనేయులు, కొండూరు జనార్దన రాజు, గొరిగె వెంకటేశ్వర్లు, శ్యామసుందర్ రెడ్డి, బాలరాజేశ్వర రెడ్డి, భాస్కర్ వర్మ, పార్వతి, చంద్రావతి, లక్ష్మీదేవి పేర్కొన్నారు.

మూలమల్లికార్జునరెడ్డిని సన్మానిస్తున్నసాహితీవేత్తలు

గురజాడ దేశభవితకు అడుగుజాడ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మహాకవి, సంఘసంస్కర్త గురజాడ వెంకట అప్పారావు 163వ జయంతి వేడుకలు పట్టణంలోని జవుళీ బజారులో గల సరస్వతి విద్యా మందిరంలో ఆదివారం ఘనంగా జరిగాయి. తెలుగు భాషా సంరక్షణ సమితి రాజంపేట మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో సమితి జిల్లా కార్యదర్శి కాకర్ల రాముడు, సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ, మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, ఉపాధ్యక్షులు బి.వి నారాయణరాజు, సమితి ప్రతినిధులు యూ.పీ రాయుడు, తెలుగు పండితులు మల్లెల హైమవతి, కె.శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, ప్రతాప్, విద్యార్థులు సీమద, జగతి, జాగృతి తదితరులు పాల్గొని గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకర్ల రాముడు మాట్లాడుతూ సంఘసంస్కరణకు, భాషా సేవకు పాటుపడిన గురజాడ వెంకట అప్పారావు మనకందరికీ ఆదర్శప్రాయుడని, ఆయన అడుగుజాడల్లో నడవడం మన కర్తవ్యమని అన్నారు. గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ నాటి సమాజంలో బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి సామాజిక సమస్యలను తన కలం ద్వారా చక్కటి రచనలతో ప్రజలకు తెలియజెప్పి సామాజిక మార్పు కోసం విశేషంగా కృషి చేసిన మహనీయుడు గురజాడ అని కొనియాడారు. రామచంద్రయ్య నాయుడు మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు పుట్టుపూర్వోత్తరాలను, సామాజిక సాహిత్య సేవలను సవివరంగా వివరించారు. బి.వి నారాయణరాజు మాట్లాడుతూ గురజాడ అప్పారావు తన జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని, సాహిత్యం ద్వారా ప్రజల హృదయాలలో ఎప్పటికీ చెరగని ముద్ర వేసి సాహితీ చరిత్రలో నిలిచిపోయారన్నారు.

గురజాడ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తెలుగు భాషా సంరక్షణ సమితి ప్రతినిధులు

సంపద సృష్టి అంటే ప్రభుత్వ సొమ్ము
ప్రయివేట్ పరం చేయడమా?

మాట్లాడుతున్న విజయభాస్కర్

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

సంపద సృష్టి అంటే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను, ప్రభుత్వ భూములను ప్రయివేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడమేనా అని వైసిపి బిసి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి విజయభాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న సదుద్దేశంతో మాజీ సిఎం వై.ఎస్.జగన్ 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేయించి ఐదు కళాశాలలోను వెంటనే ప్రారంభించిందన్నారు. మిగిలిన కళాశాల పనులు జరుగుతున్నాయన్నారు. సిఎం చంద్రబాబు మెడికల్ కళాశాల లో పిపిపి విధానం అంటూ ప్రైవేటీకరణ చేస్తున్నారన్నారు. ఈ విధానంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లడంతో పాటు ప్రైవేటు వ్యక్తుల జేబులు నిండుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ కారణంగా రాష్ట్రంలో వందలమంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. చంద్రబాబు ప్రైవేటీకరణ ముసుగులో మెడికల్ కళాశాలలను తనకు అనుకూలమైన వ్యక్తులకు, బినామీలకు కట్టబెట్టి పెద్దఎత్తున సొమ్మును దోచుకునేందుకు సిద్ధపడ్డారని ఆరోపించారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నా, ఉద్యమిస్తున్నా చంద్రబాబు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. చంద్రబాబు ఒంటెద్దు పోకడలు వెంటనే మానుకొని ప్రజాభి ప్రాయాన్ని గౌరవించాలన్నారు. లేనిపక్షంలో ప్రజాగ్రహంలో కూటమి ప్రభుత్వం కొట్టుకుపోక తప్పదనిహెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి బసవరాజు, కడప జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు శివరాంయాదవ్ పాల్గొన్నారు.

పల్లా శ్రీనివాసరావును కలిసిన 'రేవూరి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును ఆదివారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రోగ్రామ్స్ కో-ఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఎన్ఎస్ఎఫ్ కమిటీల గురించి టిఎన్ఎస్ఎఫ్ బలోపేతంపై చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో టిడిపి నూతన ఉత్తేజం వచ్చిందని, అందరినీ కలుపుకొని పోయే నాయకున్ని రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజును నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పల్లా శ్రీనివాసరావుతో రేవూరి వేణుగోపాల్

స్మార్ట్ రేషన్‌కార్డులను అందిస్తున్న జగన్మోహన్‌రాజు

స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అందరి సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని, అందుకే ప్రతి రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా మార్చి ప్రభుత్వం ప్రజాసేవలో స్మార్ట్‌గా ఆలోచిస్తుందని రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. ఆదివారం నూనెవారిపల్లిలో రేషన్ దుకాణం వద్ద ప్రజలకు స్మార్ట్ కారులు అందించారు. ప్రభుత్వం ప్రతి వ్యవస్థను సరైన దిశలో నడిపిస్తోందని, త్వరలో రాష్ట్రంలో అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలోతహశీల్దార్ పీర్‌మున్నిస్సా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో రాజీ పడబోం

మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

ఉద్యోగుల హక్కుల పరిరక్షణ అంశంలో ఎవరితోనూ రాజీ పడబోమని ఎపి ఎన్‌జిఒ సంఘం రాయచోటి తాలూకా అధ్యక్షుడు దండు వెంకటేశ్వరెడ్డి అన్నారు.ఆదివారం రాయచోటి తాలూకా ఎన్‌జిఒ సం ఘం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులందరూ సంఘం అభి వృద్ధి కోసం పాటుపడాలన్నారు. సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం సమష్టిగా కృషి చేస్తా మన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల డిఎ, పిఆర్‌సి, ఎస్‌ఎల్, పాతబకాయల చెల్లింపులు చర్చించారు. ముఖ్యంగా సంఘంలో మరింత మంది చందాదారులుగా చేర్పించేందుకు సభ్యులంతా కలసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఉద్యోగుల ఎదుర్కొంటున్న రాష్ట్రస్థాయి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందంటూ చెప్పారు. ఎపి ఎన్‌జిఒ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా, ఎఐఎస్‌జిఇఎఫ్ ఆలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్య దర్శిగా ఎన్నికైన డివి.రమణ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాసులు, కార్యదర్శిగా ఎన్నికైన నిత్య పూజయ్యలకు సంఘ సభ్యులంతా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాయచోటి సంఘం సహాధ్యక్షుడు పల్లపు మహాదేవ, దేవేంద్ర, ఉపాధ్యక్షులు రవిశంకర్, హరి ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు ప్రతిభా కుమారి, వరలక్ష్మి, రామ్మూర్తి, శివారెడ్డి, డిఇ సిఎం.రఘునాథనాయక్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

అగ్రశ్రేణి జాబితాలో వైవీయూ ప్రొఫెసర్లు

ప్రజాశక్తి కడప అర్బన్ : యోగివేమన విశ్వ విద్యాలయం నుంచి ఇద్దరు ప్రొఫెసర్లు ప్రపంచంలోని అగ్రశ్రేణి శాస్త్రవేత్తల జాబితాలో నిలిచారు. మెటీరియల్ సైన్స్ నానోటెక్నాలజి విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎం. వి. శంకర్, మైక్రోబయాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎల్. వీరాంజనేయ రెడ్డి స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం ప్రచురించిన అత్యుత్తమ శాస్త్రవేత్త డేటా, 2025 ఎడిషన్‌లో చోటు సంపాదించారు. అలానే యోగి వేమన విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు కూడా ప్రపంచ టాప్ 2శాతం జాబితాలో ఉన్నారు. తనతోపాటు విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్లు పరిశోధనలో టాప్2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో నిలవడం అభినంద నీయమని, విశ్వవిద్యాలయ విద్యా పరిశోధన ప్రగతికి దర్పణం అని పేర్కొన్నారు. ఈ ప్రగతి రానున్న న్యాక్ గుర్తిం పునకు, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ ర్యాంకుకు దోహదకారి అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారిని విసి తోపాటు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ అభినందించారు.

డాక్టర్ మధురిమకు సన్మానం

ప్రజాశక్తి-పీలేరు

ఆప్తమాలజీలో బంగారు పతకాన్ని సాధించిన డాక్టర్ మధురిమను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పీలేరు శాఖ అభినందించింది. ఆదివారం పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సమావేశం మందిరంలో జరిగిన ఐఎంఎ పీలేరు శాఖ సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ మధురిమకు శుభాకాంక్షలు చెబుతూ అభినందించారు. పీలేరుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ పి.శ్రీనివాస గుప్త, డాక్టర్ మమతాలక్ష్మిల ద్వితీయ కుమార్తె డాక్టర్ మధురిమ ఎంబిబిఎస్ ఆప్తమాలజీ విభాగంలో జాతీయస్థాయి బంగారు పతకాన్ని సాధించారు. ఇటీవల జరిగిన పిజి ప్రవేశ పరీక్షలో జాతీయస్థాయిలో 10వేలు, రాష్ట్ర స్థాయిలో 500 పైచిలుకు ర్యాంకును సాధించారు. డెర్మటాలజీ విభాగంలో పీజీ చేయాలన్నది తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. తన ఈ విజయాన్ని పురస్కరించుకుని పీలేరు ఐఎంఎ తనను అభినందిస్తూ సత్కరించడం తనకెంతో స్ఫూర్తినిచ్చిందని చెప్పారు. డాక్టర్ మధురిమ భవిష్యత్తులోను మరిన్ని ఉన్నత పథకాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా ఐఎంఎ పీలేరుకు చెందిన విశ్రాంత డిఎం అండ్‌హెచ్ఒ సీనియర్ వైద్యులు డాక్టర్ పి.ప్రభాకర గుప్త ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పి.చంద్రశేఖర్, పీలేరు ఐఎంఎ శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజాసాహెబ్, మాజీ అధ్యక్షులు డాక్టర్ మమతా లక్ష్మి, సభ్యులు డాక్టర్ పి. శ్రీనివాస గుప్త, డాక్టర్ బి. కోటేశ్వరి, డాక్టర్ నాగవేణి, డాక్టర్ ఈశ్వర సురేంద్ర, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ మానస గుప్త, విజయ మహేష్ రాజా పాల్గొన్నారు.

డాక్టర్ మధురిమను సన్మానిస్తున్న ఐఎంఎ శాఖ వైద్యులు

దాతలను సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

అన్నదాన ట్రస్ట్‌కు రూ.1.7 లక్షల విరాళం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని మల్లయ్యకొండ ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు రూ.1.7లక్షలు గుండ్లపల్లె పంచాయతీ వేపలపల్లెకు చెందిన ఎం.వెంకటరమణ రెడ్డి కుమారుడు గంగాధర్ రెడ్డి ట్రస్టు ఛైర్మన్ రాజశేఖరెడ్డి, వైస్ ఛైర్మన్ భాస్కర్ రెడ్డికి విరాళం చెక్కును ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు దాతలను ఘనంగా సన్మానించారు. ఏటా మహా శివరాత్రికి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులకు మూడు రోజులు ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తారు.

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట శ్రీమత్ కన్యకా పరమేశ్వరీదేవి అమ్మవారిశాలలో కొలువై ఉన్న శ్రీ వాసవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు రాజంపేట ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు గ్రందే సత్యనారాయణ గుప్త, ఉపాధ్యక్షులు దోర్నాల ఎంకటేశు, సనిశెట్టి రమేష్‌బాబు, కార్యదర్శి పత్తి నాగరాజు తెలిపారు. ఈమేరకు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి నగర వ్యాప్తంగా పంపిణీ చేశారు. ఈ ఉత్సవాలను సోమవారం నుంచి అక్టోబర్ 3వ తేదీన ముగుస్తాయని చెప్పారు. సోమవారం దీక్ష బంధన అలంకారంతో అమ్మవారు దర్శనమివ్వనున్నారన్నారు. 23న బిల్వ వృక్ష నివాసిని, 24 న అన్నపూర్ణాదేవి, 25న శ్రీ కృష్ణమూర్తి , 26న మోహిని దేవి అలంకారంతో తోటోత్సవం నిర్వహిస్తామన్నారు. 26న శ్రీ మీనాక్షి దేవి అలంకారం తోను, 28న గాయత్రి దేవి అలంకారంతో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. 29 వతేది చదువుల తల్లి శ్రీ సరస్వతీదేవి అలంకారం, 30 న మహిషాసుర మర్ధిని అలంకారం తోను, 1వతేది శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంతో, 2వతేది శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారంతో అమ్మవారు దర్శనం ఉంటుందన్నారు. రాత్రికి పారువేట ఉత్సవంలో భారీ బాణా సంచాతో రావణదహన కార్యక్రమాన్ని పాతబస్టాండ్ కూడలిలో కన్నుల పండుగగా నిర్వహిస్తామని తెలిపారు. 3వతేది ఊంజల సేవతో శరన్నవరాతులు ముగుస్తాయని, ఈనెల 29బ బిందెసేవ, విజయదశమి రోజున ప్రత్యేక సాంస్కృతిక వేడుకలతోపాటు మహర్నవమి రోజున గుండప్రవేశం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. **మదనపల్లె అర్బన్** :పట్టణంలోని నీరుగట్టువారిపల్లెలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో మంగళవారం నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్, కార్యదర్శి బండి పవన్‌కుమార్, కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ ఈ ఏడాది దసరా ఉత్సవాలతో పాటు శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి 29న వార్షికోత్సవక వేడుకలను ఘనంగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 2వ తేదీ వరకు 10 రోజులపాటు అమ్మవారు పలు అలంకారాలలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. పసుపు, కుంకుమ, కనకదుర్గ, వెండి కవచం, అన్నపూర్ణేశ్వరి, శాకాంబరి, సరస్వతి, మహిషాసురమర్థిని, ధనలక్ష్మి, రాజరాజేశ్వరి దేవి అలంకారాలు ఉంటాయన్నారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి 7గంటల వరకు శ్రీలలిత సహస్ర నామ బృందంచే పారాయణం నిర్వహించబడునన్నారు. శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా ప్రతిరోజు దాతల సహకారంతో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంక రణలు, మహా మంగళహారతులు, తీర్థ ప్రసాదముల వినియోగం జరుగుతుందని వివరించారు. కావున దసరా నవరాత్రి వేడుకల్లో పురప్రజలు, భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని జయప్రదం చేయాలని కోరారు. **పీలేరు:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అందరం కలిసి విజయవంతం చేద్దామని రౌద్రాల అంకాళమ్మ ఆలయ పాలకమండలి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో వెలసిన రౌద్రాల అంకాళమ్మ దేవస్థానంలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజుల పాటు శ్రీశ్రీశ్రీ రుద్రాల అంకాళమ్మ వేర్వేరు అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు దేవస్థానం ఛైర్మన్ కోడి రామకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు ఆదివారం పీలేరు పట్టణంలో ప్రజలకు కరపత్రాలు పంచుతూ ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో జయ చంద్రారెడ్డి, షామియానా జయన్న, ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, హరి, రమణ, రాజన్న పాల్గొన్నారు.

హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న ఐసిసి, వైద్య సిబ్బంది

హెచ్‌ఐవిపై అవగాహన

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండల కేంద్రం తంబళ్లపల్లిలో ఐసిసి ప్రచార మొబైల్ వాహనం ద్వారా హెచ్ఐవి , ఎయిడ్స్ నివారణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, కృషి సంస్థ వారి సహకారంతో ఐసిసి ప్రచారం కాంపెయిన్ మొబైల్ వ్యాన్ ద్వార ప్రసారాన్ని నిర్వహించారు. హెచ్ఐవి పరీక్షలు ఎక్కడ నిర్వహిస్తారు, హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు ఎఆర్‌టి మందులు ఎక్కడ దొరుకుతాయి, హెచ్ఐవి సోకిన గర్భిని నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చు అనే విష యాలపై మొబైల్ ఐఇసి వాన్ ప్రసారం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిం చారు. కార్యక్రమం లో ప్రాజెక్ట్ కృషి సంస్థ మేనేజర్ శ్రీనివాసులు, ఎఎన్ఎం చంద్ర నాగమ్మ, ఒఆర్‌డబ్ల్యూ జాబీర్, సావిత్రి, గాయత్రి, పల్లవి, సిబ్బంది పాల్గొన్నారు.

సౌత్‌జోన్ మహిళా కబడ్డీ జట్టుకు 'గౌతమి' విద్యార్థులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు మహిళా కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపల్ ఎం రామ సుబ్బమ్మ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆదివారం కళాశాలలో విద్యార్థినులను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంపికైన కబడ్డీ జట్టు చెన్నయ్‌లోని సెంట్రల్ యూని వర్శిటీలో అక్టోబర్ 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొంటు ఒదన్నారు. జట్టుకు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కో-డైరెక్టర్ శైలూష, డిప్లొమా ప్రిన్సిపల్ ప్రకాష్ రావు, ఫిజికల్ డైరెక్టర్లు ఓబయ్య, బెన్ని మార్క్స్, వివిధ విభాగ అధిపతులు యుకూబ్ అలీ, జాబీర్, విజయమ్మ, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

పిహెచ్‌సిలో సీమంతాలు

ప్రజాశక్తి - తొండూరు: సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రావణ్ కుమార్‌రెడ్డి ఆధ్వ ర్యంలో పౌష్టి కాహారంపై అవగాహన కల్పించారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ పర్యవేక్షిం చారు. సర్పంచ్ వి.ఓబు లేసు, జడ్‌పిటిసి బి.రామ మునిరెడ్డి, రామ సూరా రెడ్డి, వి.గంగయ్య యాదవ్ పాల్గొన్నారు. వైద్య నిపుణులు పలు పరీక్షలు నిర్వహించారు. సీమంతాలు చేశారు.

NAME CHANGE

I,Kallu Saila Kumari (oldname) W/O K.Ramesh,R/o Door No.1-168,Bajaru Veedi, Chembakuru Village,Ramasamudram Mandal, Annamayya District,AP .Here by declare that I have changed my name as to KalaluSaila Kumari (new name) W/O K.Ramesh.

దోమలకు ఆవాసాలుగా మురుగునీరు

- విషజ్వరాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టని అధికారులు

ప్రజాశక్తి- కలకడ

సంబేపల్లి మండలం ఎస్.సోమవరం పంచాయితీ దేవళంపేటలో మురుగునీరు రోడ్డుపైకి దోమలకు అవాసాలు మారి రోగాల బారిన పడు తున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవలంపేట నడిబొడ్డులో స్థానిక ప్రాథమిక పాఠశాల సమీపంలో కొద్దిపాటి వర్షం పడినప్పటికీ వర్షపు నీరు చేరి దోమలకు నిలయంగా మారుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు .ఇక్కడ రోడ్డుపై చెరువును తలపిస్తూ నీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్నామని పాదాచారులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఒకవైపున మురికి నీరు వెళ్లేందుకు మురికినీటి కాలం ఉన్నప్పటికీ అది మట్టితో పూర్తిగా నిండిపోయి నీరు పోవడానికి వీలు లేకుండా ఉన్నట్లు స్థానికులు తెలిపరు. మురుగునీటి కాలువల్లో ఉన్న పూడికను తొలగించి నీరు లేకుండా చేస్తే ఇటు గ్రామస్తులకు రోగాలు రాకుండా ఉండేందుకు, వాహ నదారులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా అధికా

దేవళంపేటలో రోడ్డుపై నిలిచిన మురుగునీరు

రులు స్పందించి దేవాలయం పేటలో ఉన్న రోడ్ల నీరు నిలవకుండా చూడాలని కోరుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.. దేవళంపేటలో ఉన్న రోడ్డు మధ్యలో కొద్దిపాటి వర్షానికి నీరు నిలుస్తున్న మాట వాస్తవమేనేని, సోమవారం జెసిబి సహాయంతో తొలగించి మురుగు నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చెరువు వంక కల్వర్టు నిర్మాణానికి కృషి

గ్రామస్తులతో కలిసి చెరువు వంకను పరిశీలిస్తున్న రామశ్రీనివాస్

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలం పరిధిలోని మడితాడు గ్రామపంచాయతీ, నాయుని వారిపల్లి వద్ద కృష్ణారెడ్డి చెరువు దిగువ భాగాన ఉన్న వంకను రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ స్థానిక జనసేన నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ప్రజలు మాట్లాడుతూ వర్షం వస్తే వంక నుంచి ఎక్కువగా వరద నీరు ఉధృతంగా ప్రవహించే సమయంలో నాయునివారి పల్లెలతో పాటుగా సుమారు15 గ్రామాల ప్రజలకు ఇబ్బందికంగా ఉందని తెలిపరు. రైతులు వ్యవసాయ పంట పొలాల్లోకి అనునిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, పశువులను మేత కోసం ఈవంక మార్గనే దాటుకుని వెళ్ళాలని పేర్కొన్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడల్లా ఆ వాగు దాటలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన నేత రామ శ్రీనివాస్ స్పందిస్తూ ఈ విషయాన్ని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇక్కడి సమస్యల తీవ్రతను ఉన్నతాధికారులతో సంప్రదించి వీలైనంత త్వరగా కల్వర్టు నిర్మాణ పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి కడపజిల్లా జనసేన మాజీ సోషల్ జస్టిస్ సభ్యులు షేక్ సలీమ్, జనసైనికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మూర్ఛవ్యాధి శిబిరానికి స్పందన

ప్రజాశకి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని స్థానిక వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థలో ఆదివారం మూర్ఛ వ్యాధి వైద్య శిబిరం దిగ్విజయంగా నిర్వహించారు.విజయవాడ జీబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాలం శివన్నారాయణ వెలుగు సంస్థకు వారి సిబ్బందితో విచ్చేసి అందరి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. ప్రతి రెండునెలకు ఒకసారి 3వ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మెడికల్ క్యాంపు నిర్వహించ బడుతుం దన్నారు. మూర్ఛవ్యాధి గ్రస్తులకు పరీక్షలు నిర్వహించి వారికీ సరి పడా మం దులను అందించారు. ఈ మెడికల్ క్యాంపుకు మదనపల్లె చుట్టు పక్కల ప్రాం తవాసులు 30మంది హాజరై మందులను తీసుకున్నారు. కార్యక్రమంలో వెలు గు కార్యదర్శి ఎం ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, సి.జగదీశ్ రాయ దుర్గం, కొండారెడ్డి పులివెందుల, నరిసిరెడ్డి కదిరి తదితరులు మదనపల్లె పట్ట ణ, పరిసర ప్రాంత మూర్ఛవ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్థులు, ప్రిన్సి పల్

మూర్ఛవ్యాధి రోగులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ గోపాలం శివన్నారాయణ

లీనాకుమారి, వార్డెన్ స్వీటీ, సోషల్ వర్కర్ గీత, ఎఎన్ఎం గీత హాజరయ్యారు.

టంగుటూరు - ఓబిలి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

వరద నీటికి కొట్టుకపోయిన టంగుటూరు-ఓబిలి రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నందలూరు

మండలంలోని టంగుటూరు వద్ద చెయ్యరు నదిలో ప్రవహిస్తున్న నీటి వల్ల టంగుటూరు - ఓబిలి మధ్య రోడ్డు కొట్టుకుపోవడంతో ఆదివారం రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి ఎంపిపి విజయ భాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టంగుటూరు-ఓబిలి మధ్య ఉన్నటువంటి రహదారి కొట్టుక ుపోవడంతో రెండు మండలాల ప్రజల ప్రయాణాలకు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు ఆర్‌అండ్‌బి ఎస్ఇతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే తాత్కాలికంగా అయినా రోడ్డు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో 2012లో తన సొంత నిధులతో రోడ్డు మొదటిగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ తర్వాత మరల రూ.25లక్షల నిధులతో తూములు ఏర్పాటు చేసి రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు మళ్లీ వర్షాలకు రోడ్డు కొట్టుకుపోయిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుని పోయి వెంటనే శాశ్వత పరిష్కారంగా మంతెన నిర్మించాలని అన్నారు. అవసరమైతే రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి , పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సహకారంతో రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, భాస్కర్ యాదవ్, షేక్ షావల్లి, మంచ మురహరి, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, టంగుటూరు మాజీ సర్పంచ్ గంగి నాయుడు, మాజీ ఎంపిటిసి ఎల్లయ్య, శంకర, వెంకటయ్య, ఎంపిటిసి మోదుగుల చంద్ర, నందలూరు ఎంపిటిసి సోమిశెట్టి ప్రభాకర్ పాల్గొన్నారు.

వర్షాలతో ఉల్లి రైతుల పరిస్థితి దయనీయం

ప్రజాశక్తి - తొండూరు

ఉల్లి రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది. దిగుబడి వచ్చినా గిట్టుబాటు ధరలేకపోవడం, ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు పంట చేలోనే నానిపోతోంది. మండలంలోని తొండూరు, గంగనపల్లి పరి సరాల్లో ఉల్లి రైతుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోంది. చెమటోడ్చి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకెళ్లే సమయానికి వరుస వర్షాలు కురవడంతో రైతుల కష్టం బూడిదలో పోసిన పన్నీరులా తయారైంది. పంట పొలాల్లో నీరు నిలిచిపోవడంతో ఉల్లిపాయలు కుళ్లిపో తున్నాయి. ఉల్లి ధరలు కిలో రూ.4 నుంచి రూ.5కే పడిపోయాయి. రైతు లకు అప్పులే మిగులుతున్నాయి. పంట పొలం నుంచి కోసుకుని మార్కెట్‌కు తీసుకెళ్తే సరైన ధర రాకపోవడం రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తోంది. మధ్యవర్తులు తక్కువ ధరలకు కొనుగోలు చేసి లాభాలు ఆర్జిస్తు న్నారు. అసలు చెమటోడ్చిన రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రభుత్వం స్పందించి మద్దతు ధర ఇవ్వాలని, రుణమాఫీ అమలు చేయాలని రైతులు కోరుతున్నారు. మధ్యవర్తుల (వ్యాపారుల) దోపిడీని అరికట్టాలని

తడిసిన ఉల్లిని చూపిస్తున్న రైతు

సూచిస్తున్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే ఉల్లిగడ్డలను కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

వేగవంతంగా గండి కొవ్వూరు హై లెవెల్ బ్రిడ్జి పనులు

పాపాగ్ని నదిలో పిల్లర్లు పూర్తయిన బ్రిడ్జి

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని కుమారకాల్వ-గండి కొవ్వూరు హై లెవెల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరికి పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. పాపాగ్ని నది ఒడ్డున ఉన్న గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చక్రాయపేట మండల కేంద్రం రావాలంటే అద్దాలమర్రి, కొండవాండ్లపల్లి, మారెళ్ళమడక మీదుగా దాదాపు 15 కిలోమీటర్లు తిరిగి రావాల్సిన పరిస్థితి. ఈ బ్రిడ్జి పూర్తయితే కేవలం 4 కిలోమీటర్లలో మండల కేంద్రానికి చేరుకోవచ్చునన్నారు. ఇక్కడ అప్పట్లో బ్రిడ్జి నిర్మిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మాజీ మంత్రి రాజగోపాల్‌రెడ్డి హయాంలో వారి కుమా రుడు మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి ప్రతిపాదనలు పెట్టారు. అయితే అప్పట్లో మాజీ మంత్రి రాజగోపాల్ రెడ్డి అద్దాలమర్రి గ్రామస్తులకు మాట ఇచ్చారని అద్దాలమర్రి క్రాస్ వద్ద నిర్మించడం జరిగిందని ప్రజలు అంటున్నారు. ఇటీవల ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద దాదాపు రూ.28 కోట్లతో బ్రిడ్జి మంజూరైంది. ఈ పనులను ఎంపీ సీఎం రమేష్‌నాయుడు కంపెనీ దక్కించుకుంది. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. వీరు గతంలో అక్కడక్కడ పనులు చేసినప్పటికీ త్వరితగితన పనులు పూర్తి చేసి అవార్డు పొందినట్లు తెలిసింది. ఈ బ్రిడ్జి పనులు కూడా సమయానికంటే ముందు పూర్తి చేసి అవార్డు పొందాలనే విషయం విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే దాదాపు 28 పిల్లర్లు పూర్తయ్యాయి. సాయి నాయుడు అనే సబ్ కాంట్రాక్టర్లు అక్కడ ఉండి పనులు పర్యవేక్షిస్తున్నారు. ఈ బ్రిడ్జి పూర్తయితే చక్రాయపేట నుండి గండికోవూరు, వెన్నపల్లె మీదుగా తలుపుల, కదిరి, అనంతపురం వెళ్లడానికి దాదాపు పది కిలోమీటర్ల మేర దూరం తగ్గుతుందని పలువురు పేర్కొంటున్నారు. మండలంలోని పాపాగ్ని ఒడ్డున ఉన్న గ్రామ ప్రజలు చక్రాయపేట మండల కేంద్రం కార్యాలయం వద్దకు రావడానికి సులభంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

కంటి ఆపరేషన్ చేయించుకున్న రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

12 మందికి కంటి ఆపరేషన్లు

ప్రజాశక్తి-రాయచోటి

పట్టణ పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 12 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంతో పాటు జిల్లా పరిధిలోని రాజంపేట,రైల్వే కోడూరు,పీలేరు నియో జకవర్గంలోని కెవిపల్లె, ఎర్రవారిపాలెం, కలకడ, కలికిరి, గుర్రంకొండ, పెద్దమండెం,కదిరి, ఎన్.పీ.కుంట, చక్రాయపేట ప్రాంతాల నుంచి వచ్చిన 45 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన కంటి వైద్యులు అందులో అర్హులైన 12 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 30మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి ఛైర్మన్ వైవిఆర్ స్వరూప గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చెన్నూరు అన్వర్‌బాషా, చెన్నముక్కపల్లె మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, న్యాయవాది డాక్టర్ జి.ఎస్.బి.పవనిష్ రెడ్డి, కంటి వైద్యులు సురేష్‌బాబు, భార్గవి, ఆప్తమాలిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

8 గంటల పనిదినాల కోసం పోరాటం

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్

ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఉదయకిరణ్ పిలుపునిచ్చారు. ఆదివారం లిబరేషన్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజ రైన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పని గంటలను పెంచడం దుర్మార్గమన్నారు. గతంలో కార్మికుల పోరాడి సాధించు కున్న ఎనిమిది గంటల పని దినాన్ని కార్పొరేట్ అనుకూల బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచిం దన్నారు. పని గంటలు పెంచుతూ పాలకులు తీసు కున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తిరిగి ఎనిమిది గంటల పని దినం సాధన కోసం పోరాటానికి అందరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చేన్నయ్య, రమణ, వెంకటేష్, రఘునాథ నాయుడు, సుబ్బయ్య ,మహిళా సంఘం నాయకురాలు సుజాత పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని 67 మంది పేద రోగులకు రూ.53 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చొరవతో రాష్ట్రవ్యాప్తంగా సీఎం సహాయ నిధి చెక్కుల్లో ఎక్కువ మొత్తంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి వస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ ముం దుకు సాగుతున్న చంద్రబాబుకు ప్రజలందరూ అండగా ఉం డాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, ఈవి సుధాకర్ రెడ్డి, ఎన్.హరినాథ్‌రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, కౌన్సిలర్ జిలాన్, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, వద్ది బాలుడు, బేపారి గౌస్ బాషా, జింకా రామకృష్ణ, శ్రీనివాసులరెడ్డి, సుబ్బిరెడ్డి, సిద్దయ్య, కాకుమాని ఆనంద్, చల్లా రవిశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

రైతులపై ఎరువుల భారం బాధాకరం

ప్రజాశక్తి - వేంపల్లె

కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను పెంచి రైతులపై భారం పెట్టడం బాధాకరమని వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువుల బస్తాపై రూ.50 పెంచుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో రబీ సీజన్ మొదలై వర్షాలు పడుతుంటే పంట సమయానికి రైతులపై మళ్లీ ఎరువులు రేట్లు పెంచడం దారుణమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపైన కపట ప్రేమ చూపిస్తున్నట్లు చెప్పారు. రైతులు పండించిన పంటలకు ఓ వైపు గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతుంటే, మరో వైపు కేంద్ర ప్రభుత్వం ఎరువుల ధరలను పెంచడం శోచనీయమన్నారు. పిఎం కిసాన్ డబ్బుల కోసం ప్రధాని ఇలా ప్రతిసారి ఎరువుల ధరలను పెంచడం సరికాదన్నారు. రైతులు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ముఖ్యమంత్రి చంద్ర బాబు కేంద్ర మంత్రులతో చర్చించి రసాయన ఎరువుల ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఎమిలిన్

విద్యార్థులు మా నసిక ఒత్తిడిని జయించాలని, ఆత్మహ త్యలకు దూ రంగా ఉండాలని సైకాలజీ కౌన్సెలర్ డాక్టర్ ఎమిలిన్ సూచించారు. ఆదివారం ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిలో ఎన్ఎస్ఎస్ యూనిట్-14 ఆధ్వ ర్యంలో ఆత్మహ త్యలు నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి శారీరిక, మానసిక సమస్యలు ఉంటా యన్నారు. ఎన్ని సమస్యలున్నా డిప్రెషన్‌కు లోను కాకుండాదని విద్యార్థులకు సూచించారు. సమస్యలు ఉన్నప్పుడు స్నేహితులతో వాటిపై చర్చిస్తే పరి ష్కారం దొరుకుతుందన్నారు. సమస్యలను పంచుకోవడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. అనంతరం డాక్టర్ ఎమిలిన్‌ని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా సత్కరించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి డాక్టర్ పెనుగొండ రవికుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్-14 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ తిరుపతిరెడ్డి, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కుటుంబ సమస్యలతో వ్యక్తిపై దాడి జరిగింది. ఈ సంఘటన ఆదివారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితుని కథనం మేరకు.. కొండామర్రిపల్లి పంచాయతీ, వెంకప్పకోట కాలనీకి చెందిన శరత్ బాబు తన భార్య స్వాతితో కుటుంబ సమస్యలపై గొడవపడ్డాడు. తన సర్టిఫికెట్లు ఎక్కడో దాచావో చెప్పాలంటు దాడి చేసి కొట్టాడు. దీంతో స్వాతి ఎనుములవారిపల్లిలోని ఉన్న తన అన్న రాజుకి ఫోన్ చేసి విషయం చెప్పింది. దీంతో రాజు వెంటనే వెంకప్పకోట కాలనీకి వచ్చి బావమరిది శరత్‌బాబు పై దాడి చేసి చితకబాతాడు. స్థానికులు అడ్డుకొని గాయపడిన బాధితున్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. తాలూకా పోలీసులు విచారణ చేస్తున్నారు.